www.arogyajyothi.com
Telugu Daily
# ఆరోగ్యజ్యోతి
వైద్య ఆరోగ్య సమాచార దినపత్రిక
ఎడిటర్ కే. నరేష్ కుమార్
పేజీలు : 4 Pages : 4
వెల : 5 Price: 5
సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 187 | Published from: ADILABAD, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad | బుధవారం 1 అక్టోబర్ 2025

సీజనల్ వ్యాధుల కేసుల్లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలి 03





# కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా టిమ్స్

## పరిశుభ్రత, పేషెంట్ కేర్‌పై స్పెషల్ ఫోకస్

## నిమ్స్ తరహాలో టిమ్స్‌లకు స్వయం ప్రతిపత్తి

## క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల నడుమ స్పష్టమైన పని విభజన

## అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి దామోదర

**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** సనత్‌నగర్, కొత్తపేట్, అల్వాల్ టిమ్స్ హాస్పిటళ్లను కార్పొరేట్ హాస్పిటళ్లకు ధీటుగా తీర్చిదిద్దాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఏఐజీ, అపోలో, యశోద, నిమ్స్, ఎయిమ్స్ హాస్పిటళ్ల తరహాలో పరిశుభ్రత, పేషెంట్‌కేర్‌కు సమప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నిమ్స్ తరహాలో టిమ్స్‌లలోనూ స్వయం పాలన వ్యవస్థ ఉండాలన్నారు. త్వరలో సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభించనున్న నేపథ్యంలో, అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, ప్రొఫెసర్ విమలా థామస్ తదితరులు పాల్గొన్నారు. ఏఐజీ, అపోలో, యశోద, నిమ్స్, ఎయిమ్స్‌లో అవలంభిస్తున్న విధానాలపై ఇప్పటికే అధికారులు స్టడీ చేసి, నివేదిక తయారు చేశారు. ఈ నివేదికలోని అంశాలను అధికారులు మంత్రికి వివరించారు. కార్పొరేట్ హాస్పిటళ్లలో క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాలు

మిగతా 2 లో

# క్యాన్సర్ కల్లోలం...

## దేశంలో 33 ఏండ్లలో 26 శాతం పెరిగిన కేసులు ..


## మరణాలు 21 శాతానికి జంప్

## 1990లో ప్రతి లక్ష మందిలో 84 మందికి క్యాన్సర్

## 2023 నాటికి 107 మందికి పెరుగుదల

## మరణాల రేటు 71 శాతం నుంచి 86 శాతానికి..

## గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ స్టడీతో వెలుగులోకి...



**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** మన దేశంలో క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయి. మూడు దశాబ్దాల కాలంలో క్యాన్సర్ బాధితులతో పాటు మృతుల సంఖ్య భారీగా పెరిగింది. 'ది లాన్సెట్ జర్నల్'లో ప్రచురితమైన గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) స్టడీ క్యాన్సర్ లేబొరేటరీ రిపోర్టు ద్వారా ఇది స్పష్టమైంది. అమెరికా, చైనా వంటి దేశాల్లో క్యాన్సర్ ప్రభావం తగ్గుతుండగా.. ఇండియాలో మాత్రం ప్రతి సంవత్సరం మహమ్మారి విస్తరిస్తున్నది.మన దగ్గర క్యాన్సర్కు సంబంధించి అత్యాధునిక వైద్య సదుపాయాలు, సర్వీస్ల లు ఉన్నప్పటికీ.. కేసులు, మరణాలు మాత్రం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. క్యాన్సర్ నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోకపోతే... 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 3.05 కోట్ల మంది కొత్తగా క్యాన్సర్ బారినపడతారని, 1.86 కోట్ల మంది చనిపోతారని 'ది లాన్సెట్ రిపోర్ట్' పేర్కొన్నది. ఈ కొత్త కేసుల్లో సగానికి పైగా, మరణాలలో మూడింట రెండు వంతులు.. లో అండ్ మిడిల్ ఇన్కమ్ కంట్రీస్లోనే సంభవిస్తాయని హెచ్చరించింది.

### 21% పెరిగిన మరణాలు

1990లో ఇండియాలో ప్రతీ లక్ష జనాభాలో 84.8 క్యాన్సర్ కేసులు నమోదు కాగా, 2023 నాటికి ఆ సంఖ్య 107.2కి పెరిగింది. మరణాల రేటు కూడా 1990లో ప్రతి లక్ష మందిలో 71.7 ఉండగా, 2023 నాటికి 86.9కి ఎగబాకింది. అంటే, ఇండియాలో కొత్తగా నమోదయ్యే క్యాన్సర్ కేసుల సంఖ్య 26% అంటే సుమారు 15 లక్షల కేసులు పెరగగా, మరణాలు 21% అంటే దాదాపు 12 లక్షల మరణాలు పెరిగినట్లు రిపోర్ట్ స్పష్టం చేస్తున్నది. అయితే, ప్రపంచవ్యాప్తంగా లో అండ్ మిడిల్ ఇన్కమ్ కంట్రీస్లో ఈ కేసుల సంఖ్య పెరిగినట్లు పేర్కొన్నది. 1990 నుంచి ప్రపంచ వ్యాప్తంగా కేసులు డబుల్ అయి 1.85 కోట్లకు చేరుకున్నాయని, మరణాలు 1.04 కోట్లకు పెగినట్లు రిపోర్టు స్పష్టం చేసింది.

### క్యాన్సర్ కట్టడిలో ఇండియా వెనుకంజ

ఇండియాతో పాటు లో అండ్ మిడిల్ ఇన్కమ్ కంట్రీస్ లో క్యాన్సర్ కేసులు, మరణాలు పెరుగుతున్నట్లు రిపోర్టు చెప్తున్నది. గడిచిన 33 ఏండ్లలో చైనాలో 18.5%, అమెరికాలో 20 శాతం క్యాన్సర్ కేసులు తగ్గాయి. దీనికి కారణం.. ఆయా దేశాల్లో పొగాకు వాడకాన్ని నియంత్రించడానికి కఠినమైన చట్టాలు అమలు చేయడమే. వ్యాక్సినేషన్ కార్యక్రమాల ద్వారా హెచ్పీవీ, హెపటైటిస్‌- బీ వంటి క్యాన్సర్ కారక వైరస్లను అరికడుతున్నారు.ప్రజలందరికీ క్యాన్సర్ను ప్రైమరీ స్టేజ్ లోనే గుర్తించేందుకు వీలుగా స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ను అమలు చేస్తున్నారు. అయితే, మిడిల్ ఇన్కమ్ కంట్రీస్లో జనాభా, వయస్సు పెరగడంతో కేసులు, మరణాల సంఖ్య ఎక్కువగా కనబడుతున్నదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇతర దేశాల్లో క్యాన్సర్పై ఉన్నంత అవేర్నెస్ మన వద్ద లేదని అంటున్నారు. స్క్రీనింగ్ కేసులు పెరగడంతో బాధితుల సంఖ్య కూడా పెరుగుతుందని, స్క్రీనింగ్ టెస్టుల ద్వారా తొందరగా గుర్తించడం కూడా మంచిపరిణామమేనని అభిప్రాయపడుతున్నారు.

### మన కంట్రోల్ లో ఉండే అలవాట్లతోనే.. ?

రోజువారీ అలవాట్లలో వస్తున్న మార్పుల కారణంగానే చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నట్లు తేలింది. ఆహారం, పొగాకు, ఆల్కహాల్, పొల్యూషన్ ఫలితంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పొగాకు నమలడం, తాగడంతో ఊపిరితిత్తుల, నోటి, గొంతు, అన్నవాహిక క్యాన్సర్ బారినపడుతున్నారు.జంక్,

మిగతా 2 లో

# విస్తుగొల్పుతున్న ఐక్యరాజ్య సమితి నివేదిక

- విస్తుగొల్పుతున్న ఐక్యరాజ్య సమితి నివేదిక
- మొత్తం వృథాలో 60 శాతం ఇళ్ల నుంచే
- ఏడాదికి ప్రతి వ్యక్తి సగటున 79 కిలోల ఆహారం పారబోత
- ప్రపంచవ్యాప్తంగా ఏటా 100 కోట్ల టన్నులు చెత్త కుప్పలోకే
- ఒక వైపు ఆకలితో అలమటిస్తున్న కోట్లాది మంది
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఐక్యరాజ్య సమితి



**సెంట్రల్ డెస్క్,(ఆరోగ్యజ్యోతి):** ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆకలితో అలమటిస్తుంటే, మరోవైపు అంతకుమించిన స్థాయిలో ఆహారం వృథా అవుతోంది. ఈ తీవ్రమైన వ్యత్యాసాన్ని ఎత్తిచూపుతూ ఐక్యరాజ్యస మితి పర్యావరణ కార్యక్రమం (యూఎ న్ పీ) విడుదల చేసిన 'ఫుడ్ వేస్ట్ రిపోర్ట్ 2024' ప్రపంచ దేశాలను హెచ్చరిస్తోంది. ఈ నివేదిక ప్రకారం, ఆహారాన్ని అత్యధికంగా వృథా చేస్తున్న దేశాల జాబితాలో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానం లో నిలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యూఎస్ఈపీ నివేదిక ప్రకారం, 2022 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా రిటైల్, ఫుడ్ సర్వీస్. గృహ రంగాల్లో కలిపి ఏకంగా 105 కోట్ల టన్నుల ఆహారం వృథా అయింది. వినియోగదారులకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో ఇది దాదాపు 19 శాతమని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతుంటే, ప్రతి సంవత్సరం ఒక ట్రిలియన్ డాలర్ల విలువైన ఆహారం చెత్తపాలు కావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా వృథా అవుతున్న ఆహారంలో సింహభాగం ఇళ్ల నుంచే వస్తోందని ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) నివేదిక స్పష్టం చేసింది. మొత్తం ఆహార వృథాలో దాదాపు 60 శాతం ఇళ్ల నుంచే జరుగు తోందని, ప్రతి వ్యక్తి ఏడాదికి సగటున 79 కిలోల ఆహారాన్ని పారవేస్తున్నాడని ఈ నివేదిక స్పష్టం చేసింది. హోటళ్లు, రెస్టారెంట్లలో సైతం యూఎన్ ఈపీ 2024 ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఏటా 100 కోట్ల టన్నులకు పైగా ఆహారం వృథా అవుతోంది. ఇందులో గృహాల నుంచి ఏకంగా 63.1 కోట్ల టన్నుల ఆహారం చెత్త కుప్పలకు చేరుతోంది. ఇక హోటళ్లు, రెస్టారెంట్లు వంటి ఫుడ్ సర్వీస్ రంగం నుంచి 29 కోట్ల టన్నులు, రిటైల్ దుకాణాల నుంచి 13.1 కోట్ల

మిగతా 2 లో

# ప్రైవేటు ఆసుపత్రుల్లో పదో తరగతి ఫార్మసిస్టులు!

## అసలు ఫార్మసిస్టులు లైసెన్సులకే పరిమితం

## ప్రజల ప్రాణాలతో యజమానుల చెలగాటం

## పట్టంచుకోని ఔషధ నియంత్రణ శాఖ అధికారులు



**మహబూబ్‌నగర్,(ఆరోగ్యజ్యోతి) :** ప్రైవేటు ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. అందుకు వారు నిర్వహించే మెడికల్ దుకాణాలే ఉదాహరణ. కోట్ల రూపాయలు పెట్టి ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని, వేలకు వేలు ఫీజులు వసూలు చేయడమే కాకుండా, ఫార్మసిస్టులు లేకుండా మెడికల్ దుకాణాలను నడిపిస్తున్నారు. పదవ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులను తక్కువ జీతానికి పనిలో పెట్టుకుంటున్నారు. వారితోనే యాంటిబయోటిక్స్, ఇతర మందులు ఇప్పిస్తున్నారు. ఫార్మసీ లైసెన్సు ఉన్న వారి సర్టిఫికెట్లను అద్దెకు తీసుకొని అనర్హులతో మెడికల్ దుకాణాలను కొనసాగిస్తున్నారు. అయితే ప్రతీ తనిఖీలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవలసిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు అటువైపు కూడా చూడటం లేదన్న విమర్శలున్నాయి.

### 200కు పైగా ప్రైవేటు ఆసుపత్రులు

మహబూబ్‌నగర్ జిల్లాలో 200లకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. అందులో జిల్లా కేంద్రంలోనే దాదాపు 105 వరకు ఆసుపత్రులున్నాయి. వాటిలో ఒక్క ఆసుపత్రిలోని మెడికల్ షాపుల్లో కూడా ఫార్మసిస్టులు లేరు. అన్ని ఆసుపత్రుల్లో 10వ

మిగతా 4 లో

భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం 02



హెచ్ఐవి నిర్మూలనకు అందరూ సహకరించాలి 02



## కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా టిమ్స్



**మొదటి పేజీ తరువాయి** పనిచేస్తున్న విధానం, డాక్టర్లు, సిబ్బంది సంఖ్య, పెడుతున్న ఖర్చు, తదితర అంశాలను మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా, నిమ్స్ కంటే మెరుగైన హాస్పిటళ్లను ప్రజలకు అందించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆలోచన అని మంత్రి తెలిపారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల వసతులతో హాస్పిటళ్లు ఉండాలని, అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ హాస్పిటళ్ల తరహాలో క్లినికల్ సర్వీసెస్, అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్, అకాడమిక్స్ విభాగాలు వేర్వేరుగా ఉండాలని సూచించారు. నిమ్స్ తరహాలో మెడికల్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్‌తోపాటుగా చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ కూడా ఉండాలన్నారు. ఏయే విభాగానికి ఎవరు బాధ్యులు, ఎవరి పని ఏంటి అన్నదానిపై స్పష్టమైన జాబ్‌చార్ట్ ఉండాలని మంత్రి ఆదేశించారు. గతంలో ధనవంతులు, పెద్ద పెద్ద నాయకులు కూడా చికిత్స కోసం గాంధీ, ఉస్మానియాకు వెళ్లేవారని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు టిమ్స్‌లను ఆ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది నియామకం, తదితర పూర్తి అంశాలతో వారం రోజుల్లో తుది నివేదికను తయారు చేయాలని హెల్త్ సెక్రటరీని మంత్రి ఆదేశించారు

## భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం



**భీంపూర్,(ఆరోగ్యజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం భీంపూర్ యందు గుంజాల గ్రామం యొక్క గర్భిణీ స్త్రీల టేకం సునిత(30) భర్త చంద్రశేఖర్ మూడవ కాన్పు సురక్షిత ప్రసవం కోసం ఉదయం 3:44 నిమిషాలకు సంతోషిణి ఆశా కార్యకర్త ద్వార ఐటిడిఎ ప్రభుత్వ వాహనం ఉపయోగించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీంపూర్ కు రావడంతో సురక్షిత నార్మల్ ప్రసవం పూర్ణిమ నర్సింగ్ ఆఫీసర్ నిర్వహించడం వల్ల బాబు 2.200గ్రాముల బరువుతో 5:05 నిమషాలకు జన్మనివ్వడం జరిగిందని, మాతాశిశువులను శుభ్రపరచిన తర్వాత తల్లిముర్రుపాలను పట్టిపించడం జరిగిందని, తల్లి,బిడ్డలు సురక్షితంగా ఉన్నారని ఇటువంటి ప్రభుత్వ సదు-పాయాలను మన మండల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని, సకాలంలో మాతాశిశు సంరక్షణ, కుటుంబ సంక్షేమ,వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,భర్తకు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిని ఆచరించడానికి "నోస్కాల్పిన్ వ్యాసెక్టమి" మరియు వివాహవయస్సు గూర్చి ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగిందని మండల వైద్యాధికారి డా"టి.నిఖిల్ రాజ్,మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్ లు తెలిపారు ఈకార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్,కె.పూర్ణిమ నర్సింగ్ ఆఫీసర్, సిబ్బంది రేఖా,శంకర్, అశోక్, ఆశా కార్యకర్త సంతోషిణి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## జ్వరం తగ్గుతుంది... అల్లరి చేయను..

### దుబాయ్లో ఉన్న తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడిన చిన్నారి

### కాసేపటికే ఆస్పత్రిలో మృత్యువాత




**జగిత్యాల,(ఆరోగ్యజ్యోతి):** 'అమ్మా.. నాన్నా.. మీరు వచ్చేప్పుడు నాకు, తమ్ముడికి బొమ్మలు తేండి.. నా జ్వరం త్వరగా తగ్గిపోతుంది.. అమ్మమ్మ దగ్గర అల్లరి చేయను' అని అమాయకంగా చెప్పిన ఆరేళ్ల చిన్నారి మాటలు అవే ఆఖరివి అవుతాయని ఎవరూ ఊహించలేదు. తల్లిదండ్రులతో మాట్లాడిన గంటల వ్యవధిలోనే పాప మృతిచెందడం విషాదం కలిగిస్తోంది.. జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామానికి చెందిన గాడిపెల్లి శ్రీధర్, అలేఖ్య దంపతులు జీవనోపాధి కోసం దుబాయ్ వలసవెళ్లారు. వారి ఇద్దరు చిన్నారుల్లో ఒకరు నానమ్మ దగ్గర స్వగ్రామంలో ఉండగా. ఆద్యశ్రీ అమ్మమ్మతో జగిత్యాలలో ఉంటూ స్థానిక పాఠశాలలో చదువుకుంటోంది. ఈ నెల 26న ఆద్యశ్రీకి(6) జ్వరం రాగా కుటుంబసభ్యులు ఆమెను జగిత్యాల మాతా శిశు ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు డెంగ్యూ ఫీవర్ అని నిర్ధారించారు. జ్వరం తీవ్రత పెరిగి ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తులకు చేరి ఈరోజు ఉదయం మృతిచెందింది. ఈ దారుణ వార్తను దుబాయ్ లో ఉన్న తల్లిదండ్రులకు తెలిసి కుప్పకూలి పోయారు. వీడియో కాల్లో చిన్నారిని చూస్తూ తల్లి విలపించిన దృశ్యం పలువురిని కంటతడి పెట్టించింది.

# క్యాన్సర్ కల్లోలం...



**మొదటి పేజీ తరువాయి** ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పేగు క్యాన్సర్, ఒబేసిటీ కారణంగా రొమ్ము క్యాన్సర్ (మెనోపాజ్ తర్వాత), పెద్ద పేగు క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వస్తున్నదని. మందు ఎక్కువగా తాగడంతో నోటి, గొంతు, కాలేయ క్యాన్సర్ల బారినపడ్డారని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వీటికి దూరంగా ఉంటే.. క్యాన్సర్ మహమ్మారి దరి చేరదని అంటున్నారు. విస్తృతమైన స్ర్కీనింగ్తో మహిళల్లో బ్రెస్ట్, సర్వైకల్, ఓవెరియన్ క్యాన్సర్లను 50 శాతం వరకు నివారించొచ్చు.

### తీవ్రమవుతున్న కిడ్నీ క్యాన్సర్ ముప్పు



ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ క్యాన్సర్ చాప కింద నీరులా వ్యాపిస్తున్నది. రానున్న 25 ఏండ్లలో కిడ్నీ క్యాన్సర్ బాధితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందని యూరప్, అమెరికా, యూకే దేశాలకు చెందిన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ అబ్జర్వేటరీ టీమ్ హెచ్చరించింది. ఒబేసిటీ, ఎక్సర్సైజ్ చేయకపోవడం, షుగర్, బీపీ వంటి అనారోగ్య సమస్యలు.. కిడ్నీ క్యాన్సర్ కు కారణం అవుతాయని నిపుణులు అంటున్నారు. దీనికి సంబంధించిన రిపోర్టు 'యూరోపియన్ యూరోలజీ' జర్నల్ పబ్లిష్ అయ్యింది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా 4.35 లక్షల కొత్త కేసులు నమోదు కాగా, 1.56 లక్షల మంది కిడ్నీ క్యాన్సర్తో చనిపోయినట్లు రికార్డులు చెప్తున్నాయి. ఇలాగే కొనసాగితే.. 2050 నాటికి ఈ సంఖ్య డబుల్ అవుతదని రిపోర్టు స్పష్టం చేస్తున్నది. కిడ్నీ క్యాన్సర్ అనేది.. గ్లోబల్ హెల్త్ సమస్యగా మారుతున్నది. దీన్ని అందరూ కలిసికట్టుగా నివారించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. నిర్లక్ష్యం చేస్తే 2050 నాటికి కొత్త 7.45 లక్షలకు (72 శాతం) పెరిగే ప్రమాదం ఉంది. మృతుల సంఖ్య 3.04 లక్షలుగా (96 శాతం) రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది. 5 నుంచి 8 మంది శాతం కిడ్నీ క్యాన్సర్ కేసులు జెన్యూపరమైనవిగా గుర్తించారు. జీవన విధానంలో వస్తున్న మార్పులే.. క్యాన్సర్కు కారణమని నిపుణులు చెప్తున్నారు.

# విస్తుగొల్పుతున్న ఐక్యరాజ్య సమితి నివేదిక



**మొదటి పేజీ తరువాయి** టన్నుల ఆహారం వృథా అవుతున్నట్లు నివేదిక అంచనా వేసింది.

### ఇళ్ల నుంచే అధిక వృథా..

ప్రపంచవ్యాప్తంగా వృథా అవుతున్న ఆహారంలో సింహభాగం ఇళ్ల నుంచే వస్తోందని ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) నివేదిక స్పష్టం చేసింది. మొత్తం ఆహార వృథాలో దాదాపు 60 శాతం ఇళ్ల నుంచే జరుగు తోందని, ప్రతి వ్యక్తి ఏడాదికి సగటున 79 కిలోల ఆహారాన్ని పారవేస్తున్నాడని ఈ నివేదిక స్పష్టం చేసింది. సెప్టెంబర్ 29న అంతర్జాతీయ ఆహార నష్టం మరియు. వృథా అవగాహన దినోత్సవం జరుపు కున్న నేపథ్యంలో ఈ వాస్తవాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

### హొటళ్లు, రెస్టారెంట్లలో సైతం

యూఎన్ ఈపీ 2024 ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఏటా 100 కోట్ల టన్నులకు పైగా ఆహారం వృథా అవుతోంది. ఇందులో గృహాల నుంచి ఏకంగా 63.1 కోట్ల టన్నుల ఆహారం చెత్త కుప్పలకు చేరుతోంది. ఇక హొటళ్లు. రెస్టారెంట్లు వంటి ఫుడ్ సర్వీస్ రంగం నుంచి 29 కోట్ల టన్నులు, రిటైల్ దుకాణాల నుంచి 13.1 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతున్నట్లు నివేదిక అంచనా వేసింది.

### ఫుడ్ లాస్ అంటే..

సాధారణంగా పంట కోత నుంచి రిటైల్ దుకాణాలకు చేరేలోపు జరిగే నష్టాన్ని 'ఆహార నష్టం' (ఫుడ్ లాస్) అని. ఆ తర్వాత వినియోగదారుల స్థాయిలో జరిగే వృథాను 'ఆహార వృథా' (ఫుడ్ వేస్ట్) అని యూఎన్ఈపీ నిర్వచిస్తోంది. 2021 అంచనాల ప్రకారం, సరఫరా గొలుసులో 13 శాతం ఆహారం నష్టపోతుండగా, 19 శాతం ఆహారం వినియోగదారుల స్థాయిలో వృథా అవుతోంది.

### పర్యావరణానికి ముప్పే..

ఈ ఆహార వృథా కేవలం ఆకలి సమస్యకే కాకుండా, పర్యావరణానికి కూడా పెను చైనా టాప్ దేశాలవారీగా చూస్తే, చైనాలో ఏటా 10.87 కోట్ల టన్నుల ఆహారం వృథా అవు తుండగా, భారత్లో ఈ సంఖ్య 7.81 కోట్ల టన్నులుగా నమోదైంది. అమెరికాలో 2.47 కోట్ల టన్నుల ఆహారం వృథా అవు తున్నట్లు నివేదిక తెలిపింది. అయితే, కేవలం జనాభాను బట్టి కాకుండా, తలసరి ఆహార వృథాను పరిశీలించినప్పుడు ఆసక్తి కరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఆమె రికాలో ప్రతి వ్యక్తి సగటున ఏడాదికి 73 కిలోల ఆహారాన్ని పారవేస్తుంటే, భారత్లో ఈ సంఖ్య 55 కిలోలుగా ఉంది. ముప్పుగా పరిణమిస్తోందని నివేదిక హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా వెలువ డుతున్న గ్రీన్హౌస్ వాయువులలో 8 నుంచి 10 శాతం ఈ ఆహార వృథా కార ణంగానే విడుదల అవుతున్నాయని పేర్కొంది. అంతేకాకుండా, ప్రపంచ వ్యవసాయ భూమిలో దాదాపు 30 శాతం వృథా అవుతున్న ఆహారాన్ని పండించడా నికే ఉపయోగపడుతోందని వివరించింది. ఈ సమస్య అన్ని ఆదాయ వర్గాల దేశాల్లోనూ తీవ్రంగానే ఉందని, దీనిని అరి కట్టేందుకు తక్షణ చర్యలు అవసరమని నివేదిక స్పష్టం చేసింది.

### చైనా టాప్..

దేశాలవారీగా చూస్తే, చైనాలో ఏటా 10.87 కోట్ల టన్నుల ఆహారం వృథా అవు తుండగా, భారత్లో ఈ సంఖ్య 7.81 కోట్ల టన్నులుగా నమోదైంది. అమెరికాలో 2.47 కోట్ల టస్నుల ఆహారం వృథా అవు తున్నట్లు నివేదిక తెలిపింది. అయితే, కేవలం జనాభాను బట్టి కాకుండా, తలసరి ఆహార వృథాను పరిశీలించినప్పుడు ఆసక్తి కరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఆమె రికాలో ప్రతి వ్యక్తి సగటుని ఏడాదికి 73 కిలోల ఆహారాన్ని పారవేస్తుంటే. భారత్లో ఈ సంఖ్య 35 కిలోలుగా ఉంది.

# హెచ్ఐ నిర్మూలనకు అందరూ సహకరించాలి

### సర్పంచ్ వరప్రసాదరావు

**ఆలమూరు,కోనసీమ,(ఆరోగ్యజ్యోతి):** హెచ్ఐవి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ లంక వరప్రసాదరావు అన్నారు. మండలంలోని మూలస్థాన అగ్రహారంలో ఆయన అధ్యక్షతన హెచ్ఐవి నిర్మూలన కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించి, అవగాహన ర్యాలీ చేశారు. ముందుగా వారందరి చేత హెచ్ఐవి మహమ్మారి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన, వైద్య సిబ్బంది మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది రోగ నిరోధక వ్యవస్థ ని డ్యామేజ్ చేసే ఒక వైరస్ అన్నారు. దీనిని 1988 డిసెంబర్ 1న గుర్తించడంతో ఆ రోజున ఎయిడ్స్ వ్యాధి నివారణకు టీకాతో చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. ఈ వైరస్ టీ సెల్స్ అనే సీడీ4 ఇమ్యూన్ సెల్స్ ని చంపేస్తుందన్నారు. ఈ ఇమ్యూన్ సెల్స్ చనిపోతున్న కొద్దీ శరీరానికి వివిధ రకాల ఇన్ఫెక్షన్స్, క్యాన్సర్స్ సోకే ప్రమాదం ఉందన్నారు. హెచ్ఐవీ శరీరం నుండి స్రవించే స్రావాల ద్వారా సోకుతుందన్నారు. వాటిలో హెచ్ఐవి తొలి లక్షణాలు సాధారణంగా జ్వరం, చలి, కండరాల నొప్పులు, గొంతు నొప్పి, దద్దుర్లు, నోటి పూత, నీరసం, గ్రంథుల వాపు వంటి ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయన్నారు. ఇవి వైరస్ సోకిన కొద్ది వారాల్లోనే కనిపించవచ్చు అన్నారు. అయితే, వైరస్ సోకిన కొందరిలో ఎలాంటి లక్షణాలు కనబడకపోవచ్చు, మరికొందరిలో లక్షణాలు కనిపించినా చాలా తక్కువగా ఉండవచ్చు అన్నారు. అలాగే మత్తు పదార్థాల జోలికి ఎవ్వరూ పోవద్దని, ఈ మత్తులో ఎన్నో అసాంఘిక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, ముఖ్యంగా యువతకు హితవు పలికారు. అందుకే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని వైద్య బఅందం సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు గానుగుల చిన్న, వెత్సా సుబ్బారావు, కార్యదర్శి సిహెచ్.వీరమాత, హెల్త్ విస్తరణ అధికారి కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్లు శివప్రసాద్, ఆర్.బి.మణి, ఎమ్మెల్హెచ్పిలు హెలీనా రాణి, చంద్ర జ్యోతి, కిరణ్, అచ్చుమణి, తదితరులు పాల్గన్నారు.



# రేబిస్ వ్యాధి పై ప్రజల్లో అవగాహన అవసరం

## ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

**పల్నాడు,(ఆరోగ్యజ్యోతి):** పెంపుడు జంతువుల్లో, కుక్కలలో ఉండే రేబిస్ వైరస్ వాటి కాటు ద్వారా మనిషి శరీరంలోకి చేరుతుందని, ఒక్కొక్కసారి రేబిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం కాబట్టి రేబిస్ వ్యాధి రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరం అని క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మంగళవారం క్రోసూరులో పేర్కొన్నారు రేబిస్ వ్యాధి వారోత్సవాల సందర్భంగా కుక్కకాటు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ఆయన తెలిపారు. ఈ వ్యాధి కారక క్రిమి జంతువుల లాలాజలం (సొంగ) లో ఉంటుందన్నారు ఇది మనుషుల్లోనే కాదు జంతువుల్లో కూడా రాబిస్ వ్యాధిని కలుగజేస్తుంది అన్నారు ఈ వైరస్ ఉన్న జంతువులు ముఖ్యంగా కుక్కలు మనుషులను కరిచిన శరీరం మీద గాయాలు ఉన్నచోట నాకిన వెంటనే శరీరంలోకి ఈ వైరస్ ప్రవేశిస్తుందన్నారు అలాంటి సందర్భాల్లో తక్షణమే వైద్య నిపుణులు సంప్రదించి చికిత్స పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని శాంసన్ సూచించారు




### కుక్క కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ఎక్కువమంది కుక్క కరిచినప్పుడు గాయం మీద పసుపు, మట్టి, కాల్చడం చేస్తుంటారు అలా చేయకూడదు ఆకు పసర్లు, చెట్ల మందులు వంటివి గాయాలపై రాయకూడదు కుక్క కరిచిన చోట వేడి నీటితో శుభ్రంగా కడగాలి శరీరంలోకి వైరస్ ప్రవేశించకుండా జాగ్రత్తపడాలి వెంటనే ధనుర్వాతం ఇంజక్షన్ మరియు కుక్క కాటు ఇంజక్షన్లు కచ్చితంగా వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ లభిస్తుంది కరిచిన కుక్కను ఈ 10,15 రోజులు గమనిస్తూ ఉండాలి. కుక్కలపై రాళ్లు రావటం చేయకూడదు వీధుల్లో ఏదైనా కుక్క పిచ్చి పట్టినట్లు నోటి నుండి లాలాజలం కారటం లాంటి కనిపిస్తే ఆ కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఆ కుక్కల జోలికి వెళ్ళకూడదు పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యజమానులు టీకాలు వేయించాలి.

# డాక్టర్ల ఆందోళన.. వైద్య సేవలపై కలెక్టర్ దృష్టి

- పీహెచ్‌సీల్లో పేదల చికిత్సలకు ఆటంకాలు లేకుండా చర్యలు
- ప్రత్యేకంగా వైద్యుల కేటాయింపు
- కలెక్టరేట్‌లో కంట్రోలు రూము ఏర్పాటు

**ఒంగోలు,(ఆరోగ్యజ్యోతి):** జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కలెక్టర్ రాజాబాబు ప్రత్యేకదృష్టి సారించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలకు అంతరాయం లేకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వైద్యులను జీజీహెచ్‌ల నుంచి కమ్యూనిటీ వైద్యశాలల నుంచి డాక్టర్లను కేటాయిస్తూ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు నిరంతరం కలెక్టరేట్‌లో కంట్రోలు రూమును కూడా ఏర్పాటు చేశారు. అందుకోసం 1077 టోల్‌ఫ్రీ నెంబరుతో పాటు 08592-281400 ఫోన్ నెంబర్‌ను కూడా





కేటాయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు వైద్య సేవలు అందడంలో ఏమైనా సమస్యలు ఉన్నా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన వైద్యులకు ఏమైనా సమస్యలు ఉంటే ఈ కంట్రోలు రూముకు కేటాయించిన ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ కళాశాల నుంచి 50 మంది వైద్యులను కమ్యూనిటీ వైద్యశాలల నుంచి 20 మంది వైద్యులను కలెక్టర్ నియమించారు. వీరితో పాటు అనుభవం కలిగిన ఎంఎల్‌హెచ్‌పీలను వీరికి సహాయకులుగా నియమించారు. ప్రతి నియోజకవర్గంలో పర్యవేక్షణకు ఒకరిని ప్రోగ్రాం అ2ధికారిగా నియమించడంతో పాటు ప్రతి మండల పరిధిలో ఒక 108 వాహనాన్ని అత్యవసర కేసుల నిమిత్తం అందుబాటులో ఉంచారు. హైరిస్క్, గర్భిణుల జాబితాలను ముందస్తు జాగ్రత్తల కోసం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపే విధంగా కలెక్టర్ శ్రీకారం చుట్టారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు పీజీ ఇన్‌సర్వీస కోటాతో పాటు పలు రకాల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటపట్టిన నేపథ్యంలో ప్రజలకు వైద్యసేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి వైద్యశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# సీజనల్ వ్యాధుల కేసుల్లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

## వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** సీజనల్ వ్యాధుల కేసుల్లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రదర్శనను మంత్రి పరిశీలించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయం లో సీజనల్ వ్యాధుల నివారణ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రదర్శనను మంత్రి పరిశీలించారు. సీజనల్ వ్యాధులు పూర్తి నియంత్రణ లో ఉన్నాయని మంత్రికి వివరించిన ఆరోగ్యశాఖ అధికారులు. గత సంవత్సరం తో పోలిస్తే సీజనల్ వ్యాధుల కేసులు తగ్గుముఖం పట్టాయని సమీక్షలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర రవిందర్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రం లో ప్రజారోగ్యశాఖ సీజనల్ వ్యాధుల నిర్మూలనలో ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం వల్ల కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టాయని మంత్రికి వెల్లడించిన ఆరోగ్య శాఖ



అధికారులు.సీజనల్ వ్యాధుల కట్టడి పై మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల్లో అవగాహన ను కల్పించామని వెల్లడి. సీజనల్ కేసులు నమోదు రహిత రాష్ట్రంగా తెలంగాణ ను తీర్చిదిద్దాలని సమీక్షలో ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహారాష్ట్రం లో అన్ని ఆసుపత్రులలో సీజనల్ రోగాలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని సమీక్షలో మంత్రి దామోదర్ రాజనర్సింహా కి వివరించిన ఆరోగ్య శాఖ అధికారులు .సమీక్షలో ఈ సమీక్ష సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ, ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సిఇవో ఉదయ్ కుమార్, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ నరేంద్ర కుమార్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ విమలా థామస్ లు పాల్గొన్నారు.

# భారత ఔషధాలపై సుంకాలు ఎత్తేసిన చైనా



- 30 శాతంగా ఉన్న దిగుమతి సుంకం పూర్తిగా తొలగింపు
- అమెరికా నిర్ణయాల వేళ భారత ఫార్మా రంగానికి ఊరట

**న్యూఢిల్లీ,(ఆరోగ్యజ్యోతి):** అమెరికా సుంకాల బాదుడు. నేపథ్యంలో భారత ఫార్మా రంగానికి ఊరటనిచ్చేలా చైనా కీలక ప్రకటన చేసింది. భార త్ నుంచి తమ దేశానికి దిగుమతయ్యే ఔషధాలపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా ఎత్తేసింది. భారత్ నుంచి వచ్చే ఔషధాలపై ఇన్నాళ్లూ 30% దిగు మతి సుంకాన్ని వసూలు చేసిన చైనా ఇప్పుడు దానిని సున్నా చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో భారత ఫార్మా పరిశ్రమలు ఎలాంటి దిగుమతి సుంకా లు చెల్లించకుండానే తమ ఉత్పత్తులను చైనాకు ఎగుమతి చేసుకోవచ్చు. తమ దేశానికి దిగుమతయ్యే బ్రాండెడ్ ఔషధాలపై 100% దిగుమతి సుంకం విధిస్తామని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో చైనా తీసుకున్న ఈ నిర్ణయం భారత ఫార్మా రంగానికి కొత్త శక్తినిస్తుందనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. చైనా నిర్ణయంతో భారత ఫార్మా రంగం మరింత విస్తరించ నుందని, అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ మార్కెట్ రూపురేఖలు మారను న్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రపంచానికే ఫార్మసీగా పేరొం దిన భారత్ నుంచి అందుబాటు ధరల్లో ఉండే జనరిక్ ఔషధాలు, టీకాలు పెద్ద ఎత్తున ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుంటాయి. దిగుమతి సుంకాలు అధికంగా ఉ ండడంతో ఇన్నాళ్లూ భారత ఫార్మా పరిశ్రమలు చైనాలో పరిమిత స్థాయిలో వ్యాపారం చేసేవి. ఇప్పుడు దిగుమతి సుంకాలు పూర్తిగా ఎత్తేయడంతో ప్రపంచంలోని రెండో అతి పెద్ద ఫార్మాస్యూటికల్ మార్కెట్ అయిన చైనాలో భారత పరిశ్రమలు ధర, నాణ్యత అంశాల్లో ఇత రులతో పోటీ పడే అవకాశం ఏర్పడింది. చైనా తీసుకున్న విధానపరమైన నిర్ణయం భారత్, చైనా మధ్య వాణిజ్య సంబంధాల్లో సమతుల్యత తీసుకువ స్తుందని, నూతన ఉ పాధి అవకాశాలను సృష్టిస్తుందని ఫార్మా పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి..

# స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం

**కపిలేశ్వరపురం,కోనసీమ,(ఆరోగ్యజ్యోతి):** మండలం పరిధి పడమర ఖండ్రిక సచివాలయం వద్ద సోమవారంస్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వర రావు ప్రారంభించారు. వైద్యాధికారిణి డాక్టర్ పి ఎన్ ఎస్ డి రత్నకుమారి ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గని మాట్లాడారు. ప్రతిజ్ఞ నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, మధుమేహము, క్యాన్సరు స్క్రీనింగ్, గర్భిణీలకు ప్రసూతి సంబంధిత పరీక్షలు, రక్తహీనత, క్షయ,సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు అందజేశారు. గర్భిణి లకు సీమంతాలు నిర్వహించారు. ఎం.పి.హెచ్.ఇ.ఒ. జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి. రామారావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, వంటనూనెను 10 శాతం తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, ప్రాంతీయ ఆహారాన్ని ప్రోత్సహించడం, బాల్య సౌరక్షణ, చిన్నారుల ఆహార పద్ధతులు, ఋతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం టేక్ హోమ్ రేషన్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి చంద్రావతి, కొమ్మిశెట్టి సుబ్బారావు, సాకా శ్రీనివాస్, కొమ్మిశెట్టి రాంబాబు, కవల కఅష్ణ, కార్యదర్శి సిహెచ్ నవీన్, ఎస్ యు ఒ బిషప్, హెల్త్ సూపర్వైజర్ ఎం నానిబాబు, హెచ్ వి టి మేరీ మణి, ఎన్ ఎల్ హెచ్ పిలు, 104, వైద్య సిబ్బంది, అంగనవాడి,ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు

# బన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిని...

## 200 నుంచి ఒక 150 పడకలకు కుదించడం సరైనది కాదు..

**బాన్సువాడ,(ఆరోగ్యజ్యోతి):** బాన్సువాడ ప్రభుత్వ ఏరియా, మాత శిశు ఆసుపత్రి 200 పడకల నుంచి 150 పడకలకు కుదించడం సరి కాదని ఏఐటీయూసీ నాయకులు దుబాస్ రాములు పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏ.ఐ.టీ.యూ.సీ. ఆధ్వర్యంలో మంగళవారం సూపరింటెండెంట్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.టీ.యూ.సీ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు మాట్లాడుతూ.. బాన్సువాడ పట్టణంలో గల ఏరియా హాస్పిటల్, ఎం.సి.ఎచ్. హాస్పిటల్ కలిపి 200 పడకలు ఉన్న ఈ హాస్పిటల్ ను 150 పడకలకు తగ్గించడం వల్ల కార్మికుల సంఖ్యను కుదించడంతో పాటు హాస్పిటల్ కి వచ్చే పేద ప్రజలు సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. ఆసుపత్రి లో పనిచేసే శానిటేషన్ సిబ్బందిని తగ్గించడం వల్ల వాళ్లు వీధిన పడతారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారులు బాన్సువాడ హాస్పిటల్ ఇన్ పేషంట్ అవుట్ పేషంట్ 75% సెన్సెస్ తక్కువగా ఉందనే ఉద్దేశంతో తప్పుడు సమాచారం తో 150 పడకలకు కుదించారని ఆయన పేర్కొన్నారు. హాస్పటల్ నుండి తప్పుడు రిపోర్టులు పంపడం మూలంగా సమస్య ఎదురయిందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏరియా %౭% ఎం.సి.హెచ్. హాస్పటల్ కు బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలతో పాటు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుండి ప్రతిరోజు ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్ కలిపి వందల సంఖ్యలో వందలాది పేషంట్లు వస్తారని ఆయన తెలిపారు. పండగ సందర్భంగా కొంత కార్మికులకు జీతాలు పడలేని పరిస్థితి ఎదురైందని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను. పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రేణుక, ధనుంజయ్, లక్ష్మణ్, మహేందర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

# వైద్య పరిషత్ ఆస్పత్రుల్లో 50 పీజీ సీట్లు

## ప్రత్యేక కాలేజీలుగా ఏర్పాటు.. 6 ప్రాంతీయ ఆస్పత్రుల ఎంపిక

**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** తెలంగాణ వైద్యవిధాన పరిషత్ (టీవీవీపీ) పరి2ధిలోని ఆరు ప్రాంతీయ ఆస్పత్రుల్లో కొత్తగా మొత్తం 50 పీజీ సీట్లతో ప్రత్యేక కళాశాలల(స్టాండ్ ఎలోన్ కాలేజీ)ను ఏర్పాటు చేయాలని ప్రభు త్వం నిర్ణయించింది. 2026 విద్యా సంవత్సరం నుంచి వీటిని అందుబాటులోకి తేనుంది. ఈ మేరకు సోమవారం వైద్య ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్థు టీవీవీపీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రత్యేక కాలేజీలకు అదనపు అధ్యాపక సిబ్బందిని మంజూరు చేయాలని ఇప్పటికే టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ 50 పీజీ సీట్ల కోసం 25 మంది ప్రొఫెసర్లు, మరో 25 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, ఇంకో 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరమవుతారని లేఖలో పేర్కొన్నారు. ఈ 50 పీజీ సీట్లలో 6 గైనకాలజీ, 6 పిడియాట్రిక్స్, 6 జనరల్ మెడిసిన్, 12 జనరల్ సర్జరీ, 4 ఈఎన్‌టీ, 8 ఆర్థోపెడిక్, 2 రేడియాలజీ, 4 ఆప్తమాలజీ, 2 పాథాలజీ ఉన్నాయి. ఈ పీజీ సీట్ల కోసం జాతీయ వైద్య కమిషన్‌కు త్వరలోనే దరఖాస్తు చేయనున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి.

# మైదుకూరు ఆసుపత్రిలో త్వరలో డయాలసిస్ సెంటర్

**మైదుకూరు,(ఆరోగ్యజ్యోతి):** మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో త్వర లో డయాలసిస్ సెంటర్‌తో పాటు మార్చురీ, పోస్టుమార్టం, పోలీసు ఔట్‌పో స్టు ఏర్పాటు కానున్నాయని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ వెల్లడించారు. మంగళవారం ఆసుపత్రిలో ఎక్స్‌రే సెంట ర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 50 పడ కల నుంచి 100 పడకల ఆసుపత్రిగా రూ పొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. డీఎంఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.20 లక్షలతో ఎక్స్‌రే మిషన తోపాటు అవసరమైన సాంకే తిక పరికరాలు తెచ్చామన్నారు. ఇంకా ఆర్ఓ ప్లాంటు, జనరేటర్, ఆక్సిజన సెంటర్ మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన ఏపీ రవీంద్ర, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనపాల జగన, లక్ష్మీనారాయణ, బండి అమర్, తుపాకుల రమణ, డాక్టర్ జోష్న, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌ఓగా డాక్టర లలితాదేవి

**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె. లలితాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు. రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు: డాక్టర్ బి.రవీందర్ నాయక్ మంగళవారం ఆదేశాలు. జారీ చేశారు. ప్రస్తుతం ఆమె వికారాబాద్ ఇన్చార్జి డీఎంహెచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. లలితాదేవిని రంగారెడ్డి డీఎంహెచ్ఓ నియమించడంతో, వికారాబాద్ డిఎంహెచ్ఎగా ప్రస్తుతం బషీరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న డాక్టర వై.పవిత్రను నియమించారు.



## కార్మికుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి సత్యకుమార్ యాదవ్**




**ధర్మవరం,(ఆరోగ్యజ్యోతి):** మున్సిపల్ కార్మికుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానిక సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో వైదేహి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో మున్సి పల్ కార్మికుల కోసం మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాన్ని మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరంలో మంత్రితోపాటు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... మున్సిపల్‌కార్మికులు తరచూ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తా రని, కావున వారిలో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంద న్నారు. అందుకే ఈ వైద్యశిబిరం ఏర్పాటుచేశామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన స్వస్థ్ నారీ– సశక్త్ పరివార్ అభియాన కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 48లక్షల మంది ఉచితంగా పరీక్షలు చేయించుకు న్నారన్నారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన కల్యాణ్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఇప్పటికే కోటి నలభై లక్షల కుటుంబా లకు ఉచిత వైద్య సహాయం అందిస్తున్నారన్నారు. దాదాపు రూ.25లక్షల ఖరీదైన చికిత్సలు కూడా ఉచితంగానే అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో కార్మికులకు క్యాన్సర్, రక్తపోటు, షుగర్, న్యూరో, ఈఎనటీ వంటి వాటికి పరీక్షలు వైద్యులు నిర్వహించారు.

## పిల్లలకు ఈ దగ్గు సిరప్ వేయకండి!...

**డాక్టర్లు సలహాశివ శంకర్**

**రాజస్థాన్:** చలువాది రాజస్థాన్‌లో దగ్గు సిరప్ వాడకం వల్ల ఇద్దరు చిన్నారులు మృతి చెందడం కలకలం రేపింది. సికార్‌లో ఐదేళ్ల చిన్నారి, భరత్‌పూర్‌లో మరొక చిన్నారి ఈ సిరప్ తీసుకున్న వెంటనే మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జైపూర్‌లో ఇదే సిరప్ తీసుకున్న రెండేళ్ల బాలికను ఐసియులో చేర్చాల్సి వచ్చింది. డెక్స్ట్రోమెథోర్ఫాన్ హైడ్రోబ్రోమైడ్ అనే ఈ సిరప్ పిల్లలకు ప్రమాదకరమని, అవగాహన లేకుండా మందులు వాడటం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు...

## దేశవ్యాప్తంగా వర్ష బీభత్సం: 1,528 మంది మృతి



దేశవ్యాప్తంగా వర్ష బీభత్సం: 1,528 మంది మృతి జూన్ నుండి సెప్టెంబర్ వరకు సంభవించిన తీవ్ర వాతావరణ సంఘటనల కారణంగా భారతదేశవ్యాప్తంగా 1,528 మంది మరణించారు. మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్రలు అత్యంత దెబ్బతిన్న రాష్ట్రాలుగా నిలిచాయి. వరదలు, భారీ వర్షాల వల్ల 935 మంది, పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాలకు 570 మంది, ప్రతికూల వాతావరణం వల్ల మరో 22 మంది మరణించారు. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 290 మంది, ఉత్తరప్రదేశ్‌లో 201 మంది, హిమాచల్ ప్రదేశ్‌లో 141 మంది, జమ్మూ కాశ్మీర్‌లో 139 మంది, జార▯ండ్‌లో 129 మంది మరణించారు. ఈ వివరాలను భారత వాతావరణ శాఖ IMD మంగళవారం వెల్లడించింది.

## రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నిజామాబాద్,(ఆరోగ్యజ్యోతి) :** నగరంలోని ఖలీల్ వాడిలో గల రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయ ఆవరణలో రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్షులు పాకాల నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పాకాల నరసింహారావు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని ఆరోగ్యవంతులైన వ్యక్తులు రక్తదానం చేయడం వల్ల వారి ఆరోగ్యానికి ఎటువంటి నష్టం జరగదని వారు తెలిపారు. రక్తం దానం చేయడం వల్ల రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు కానీ, పురుషులు కానీ తిరిగి ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు. యాక్సిడెంట్ అయి రక్తం కోల్పోయిన వ్యక్తులకు రక్తం అందించడం వల్ల వారు పునర్జీవితులవుతారని, కాబట్టి రక్తదానం మహాదానమని అందుకే మంగళవారం క్లబ్ తరఫున రక్తదాన శిబిరం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, రంజిత్ సింగ్ ఠాకూర్, డాక్టర్ వినోద్ పవర్, చంద్రశేఖర్, శంకర్, నీతి శేఖర్, సూర్య ప్రకాష్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు అని తెలియజేశారు. క్లబ్ తరఫున ఇటువంటివెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నామని తెలియజేశారు.

# ఏరియా ఆస్పత్రి మరో మైలురాయి

- సెప్టెంబర్ లో ఏబై కి మించిన ప్రసవాలు
- పేద గర్భిణీ లకు చేరువలో ప్రసూతి సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
- మెరుగైన వైద్య సేవలు కల్పించడంలో సఫలీకృతం అవుతున్న జిల్లా యంత్రాంగం
- డీసీహెచ్ఎస్ ల ప్రత్యేక దృష్టి




**అశ్వారావుపేట,(ఆరోగ్యజ్యోతి):** స్థానిక ఏరియా ఆస్పత్రిలో మరో మైలు రాయి నమోదు అయింది. కార్పొరేట్ స్థాయి లో కాకపోయినా ప్రైవేట్ రంగం స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో గత నెలలో ఒకే రోజు ఆరుగురి కి కాన్పులు చేసి ఆధునిక చికిత్స అందిన ఆసుపత్రి సిబ్బంది ఈ సెప్టెంబర్ లో 52 ప్రసవాలు చేసి తల్లీ బిడ్డలకు మెరుగైన వైద్య సేవలు అందించారు. 2024 లో ఏడాది మెుత్తం 201 ప్రసవాలు చేయగా ఈ ఏడాది 9 నెలల లోపే 232 ప్రసవాలు చేసారు. తెలంగాణ లో నేటి ప్రభుత్వం విద్యా వైద్యం,మహిళా ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రధాన్యత ఇవ్వడంతో భద్రాద్రి జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలు,అధునాతన వైద్య పరికరాలు సమకూర్చి,నిపుణులైన వైద్య సిబ్బందిని కేటాయించారు. దీంతో పరిసర ప్రాంతాల పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు ఉప ముఖ్య మంత్రి బట్టి,తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచన మేరకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,డీసీహెచ్ఎస్ రవిబాబు లు జిల్లా లో వైద్య రంగాన్ని బలోపేతం చేయడం కోసం నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన వైద్య పరికరాలు,సిబ్బందిని అందుబాటులో తెచ్చారు. అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి జిల్లా వ్యాప్తంగా స్పెషలిస్ట్ వైద్యులను నియమించారు. ఫలితంగా నేడు పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం పెరగడం తో జిల్లాలో అన్ని ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

### యాభై ప్రసవాల మైలురాయికి చేరిన పేట ఆస్పత్రి

గతంలో ఎప్పుడూ లేని విధంగా అధిక స్థాయిలో అశ్వారావుపేట ఆస్పత్రిలో ఈ ఏడాది ఏప్రిల్ లో కేవలం పది ప్రసవాలు జరగ్గా సెప్టెంబర్ నెలలో అర్థ సెంచరీ మైలురాయి కి చేరుకుంది. ఈ నెలలో మొత్తం 52 ప్రసవాలు జరిగాయి. అందులో 26 సుఖ ప్రసవాలు కాగా 26 సిజేరియన్ ఆపరేషన్లు ద్వారా ప్రసవాలు జరిగాయి. ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల నమ్మకానికి ఇది నిదర్శనంగా నిలిచింది. ప్రయివేట్ ఆస్పత్రులలో ఒక్కో ప్రసవానికి రూ.50 వ్యయం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపాత్రుల రూపం లో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. గతం లో స్పెషలిస్ట్ వైద్యులు లేని సమయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక దృష్టి సారించి ఇద్దరు ప్రసూతి వైద్యులు,ఒక పిల్లల వైద్యుడు, ఇద్దరు మత్తు వైద్యులను నియమించి ఆసుపత్రిని నిత్యం పర్యవేక్షిస్తూ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ క్రమం లోనే ఆస్పత్రిలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ మంచి నడవడికతో ప్రజల ఆదరణ పొందుతున్నారు. విషజ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

# ఫార్మాపై పిడుగు - అక్టోబర్ 1 నుంచి వర్తింపు





- బ్రాండెడ్ ఔషధాలపై వంద శాతం సుంకాలు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**న్యూఢిల్లీ,(ఆరోగ్యజ్యోతి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుపడ్డారు. ఫార్మా డ్రగ్ దిగుమతులపై వంద శాతం టారిఫ్‌లు విధించి, ఆ పరిశ్రమను అనిశ్చితిలోకి నెట్టేశారు సుంకాలు వేశారు. పెంచిన టారిఫ్‌లు అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. "ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌పై వంద శాతం దిగుమతి సుంకాలు విధిస్తున్నాం. యుఎస్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసే కంపెనీలపై మాత్రం ఈ సుంకాలు ఉండవు. దీని నుంచి ఏ ఒక్కరికీ మినహాయింపు ఉండదు" అని తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్ట్ చేశారు. ట్రంప్ తాజా నిర్ణయం బ్రాండెడ్ ఔషధాలు, పేటెంట్ పొందిన ఔషధ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపెడుతుంది. ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులకు అమెరికా భారతదేశపు అతిపెద్ద ఎగుమతి మార్కెట్. అక్కడ వినియోగించే ఔషధాలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ భారత్ ఎగుమతి చేస్తుంది. వీటిలో ఎక్కువ భాగం పేటెంట్ కింద లేని, బ్రాండెడ్ వెర్షన్ల కంటే చౌకైన మందులే కావటం ప్రస్తుతానికి ఉపశమనం కలిగించే అంశం. 2024 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఎగుమతుల్లో 31శాతం లేదా 8.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ.77,138 కోట్లు) అమెరికాకు వెళ్లాయని ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే పరిశ్రమల సంస్థ పేర్కొన్నది. నివేదికల ప్రకారం.. అమెరికాలో వినియోగించే జనరిక్ ఔషధాలలో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాలలో 15శాతం భారత్ సరఫరా చేస్తోంది. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్ లైఫ్‌సైన్సెస్, సన్ ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థలు తమ మొత్తం ఆదాయంలో 30 - 50శాతం వరకు అమెరికన్ మార్కెట్ నుంచి వస్తున్నట్టు సమాచారం.

### జనరిక్ ఔషధాలపై టారిఫ్ విధిస్తే నష్టమే!

"భారత్ జనరిక్ ఔషధాల ఎగుమతిదారుగా ఉన్నది. కాబట్టి ట్రంప్ నిర్ణయం వెంటనే ప్రభావం చూపే అవకాశం లేదు. ఈ ప్రకటన ఔషధ స్టాక్‌లపై సెంటిమెంట్ ప్రభావాన్ని చూపవచ్చు. భవిష్యత్‌లో ట్రంప్ టారిఫ్ చర్యలు జనరిక్ ఔషధాలకూ విస్తరించే ప్రమాదం ఉన్నది. అదే జరిగితే.. అది మరింత గణనీయమైన ప్రభావాన్ని చూపవచ్చు" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ వికె విజయకుమార్ తెలిపారు. ఈ సుంకాలు ఎలా అమలు చేస్తారన్న విషయంలో మరింత స్పష్టత వచ్చేవరకు దాని ప్రభావాన్ని అంచనా వేయలేమని వెల్త్‌మిల్స్ సెక్యూరిటీస్‌లో ఈక్విటీ స్ట్రాటజీ డైరెక్టర్ క్రాంతి బత్ని అన్నారు.

### అమెరికాలో రెట్టింపు కానున్న ఔషధ ధరలు

సుంకాల పెంపుతో అమెరికన్ దిగుమతిదారులు, వినియోగదారులకు బ్రాండెడ్ ఔషధ ఉత్పత్తుల ధరలు రెట్టింపు కానున్నాయి. కొత్త సుంకాలు వాణిజ్య భాగస్వాములపై విధించిన జాతీయ సుంకాలకు అదనంగా వర్తింపజేస్తారా లేదా అన్నది ట్రంప్ వివరించలేదు.

### మార్కెట్లపై ప్రభావం :

ట్రంప్ ప్రకటన తర్వాత ఆసియా, యూరప్‌లలోని ఫార్మాస్యూటికల్ కంపెనీలు తమ షేర్ల ధరలలో తగ్గుదలను చూశాయి. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఇండెక్స్ రెండు శాతం పడిపోయింది. సన్ ఫార్మాస్యూటికల్ ఇండిస్ట్రీస్ మూడు శాతం పడిపోయింది.

### వీటి పైనా సుంకాలు..

ఫార్మా డ్రగ్స్‌తోపాటు గృహోపకరణాల పైనా ట్రంప్ టారిఫ్‌లు విధించారు. ఇందులో ఫర్నీచర్, ట్రక్కులు, కిచెన్ ఉపకరణాలు వంటివి ఉన్నాయి. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలపై 50 శాతం, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం సుంకాలు పెంచారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో పదో తరగతి ఫార్మసిస్టులు!

మొదట పేజీ తరువాయి తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులే ఫార్మసిస్టులుగా చెలామణి అవుతున్నారు. మరికొన్ని చోట్ల నర్సింగ్ విద్యార్థులు, లేదా వేరే మెడికల్ షాపుల్లో పని చేసిన అనుభవం ఉన్న వారిని ఫార్మసిస్టులుగా నియమించుకుంటున్నారు. వాస్తవానికి ఫార్మసిస్టు లేకుండా ఎలాంటి మందులూ ఇవ్వడానికి వీలు లేదు. కానీ ఆ నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు పట్టించుకోవడం లేదు.

### బినామీ పేర్లతో దుకాణాలు

ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉండే మెడికల్ దుకాణాలు బినామీ పేర్లతో నడుస్తున్నాయి. ప్రతీ షాపులో బి-ఫార్మసీ, డి-ఫార్మసీ చేసిన వారి పేరు మీద లైసెన్సులు తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. పేరుకు మాత్రమే ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటుంది. కానీ అర్హత లేని వారితో దుకాణాలను కొనసాగిస్తున్నారు.



Printed. Published and Owned by KADAM NARESH, Printed at Krishna sai printers Adilabad (TS) place of Publicationadilabad cell no9848025451
Editor K.Naresh H No4-104 Dasnapur Ramnagar Quarters Adilabad-504001 TS RNI No TELTEL/2014/58191